వయో వృద్ధులను ప్రతి ఒక్కరూ గౌరవించాలి

- అదనపు కలెక్టర్ టి.పూర్ణచంద్ర

వృద్ధులను సన్మానిస్తున్న అదనపు కలెక్టర్, అదనపు ఎస్పీ

నీలగిరి, అక్టోబర్ 1 : ప్రతి సంవత్సరం పెద్దల దినోత్సవం జరుపుకున్నంత మాత్రాన సరిపోదని, వయో వృద్ధులను ప్రతిఒక్కరూ గౌరవించాలని జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ టి.పూర్ణచంద్ర అన్నారు. మంగళవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా సంక్షేమశాఖ ఆధ్వర్యంలో అంతర్జాతీయ వయో వృద్ధుల దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వృద్ధులు లేని సమాజం ఊహించలేనిదని, సమాజానికి సేవ చేసినట్లుగానే వయో వృద్ధులకు కూడా సేవ చేయాలని సూచించారు. జిల్లాలో వయో వృద్ధులకు సంబంధించి 280 కేసులు నమోదయ్యాయని, వాటిని త్వరగా పరిష్కరించేలా చర్యలు తీసుకుంటామన్నారు. అనంతరం వృద్ధులను సన్మానించారు. కార్యక్రమంలో అదనపు ఎస్పీ రాములునాయక్, జిల్లా సంక్షేమ అధికారి సక్కుబాయి, డీఆర్‌డీఏ అడిషనల్ పీడీ శారద, వయోవృద్ధుల సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు మల్లికార్జున్‌రావు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రత్యేక చర్యలు

- ఎస్పీ శరత్‌చంద్ర పవార్

అద్దంకి రహదారిపై బ్లాక్ స్పాట్స్‌ను పరిశీలిస్తున్న ఎస్పీ

నీలగిరి, అక్టోబర్1 : జిల్లాలో రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రత్యేక చర్యలు చేపడుతున్నట్లు ఎస్పీ శరత్‌చంద్ర పవార్ అన్నారు. మంగళవారం పట్టణంలోని చర్లపల్లి బైపాస్‌తో పాటు బ్లాక్ స్పాట్‌లను సందర్శించి అక్కడ వేగ నియంత్రణ సూచికలు, రేడియం స్టడ్స్, బ్లింకింగ్ లైట్స్, రేడియం స్టికర్స్ ఏర్పాటు పనులను ఆయన పరిశీలించారు. చెర్వుగట్టు వద్ద భక్తులు రోడ్డు దాటే క్రమంలో ప్రమాదాలు జరుతుతున్నాయని, అన్నెపర్తి బెటాలియన్ వద్ద కూడా ఇదే పరిస్థితి ఉండడంతో ప్రమాదాల నివారణకు చర్యలు చేపట్టారు. వీలేజ్ రోడ్ సెఫ్టీ కమిటీలు ఏర్పాటు చేసి వాటి ద్వారా ప్రమాదాలు జరుగకుండా అవగాహన కల్పించాలని సూచించారు. ప్రమాదాల నివారణపై నల్లగొండ మండలానికి ఎస్పీ, వేములపల్లికి ఏఎస్పీ రాములునాయక్, కేతేపల్లికి డీఎస్పీ శివరాంరెడ్డి, మిర్యాలగూడ మండలానికి డీఎస్పీ రాజశేఖర్‌రాజు, చింతపల్లి మండలానికి దేవరకొండ డీఎస్పీ గిరిబాబులు దత్తత తీసుకొని ప్రతి వారం పర్యవేక్షణ చేస్తారని ఎస్పీ చెప్పారు. ఎస్పీ వెంట డీఎస్పీ శివరాంరెడ్డి, నల్లగొండ రూరల్ ఎస్ఐ సైదాబాబు, నార్కట్‌పల్లి ఎస్ఐ క్రాంతి, డీటీఆర్‌బీ రిటైర్డ్ సీఐ అంజయ్య ఉన్నారు.

విద్యా సంస్థల్లో బతుకమ్మ సంబురాలు

- ఆడి పాడిన విద్యార్థులు, ఉపాధ్యాయులు
- పాఠశాలల్లో దసరా సందడి

రామగిరి, అక్టోబర్ 1: బతుకమ్మ సంబురాలను జిల్లాలోని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల్లో ఒక రోజు ముందుగానే మంగళవారం నిర్వహించారు. పాఠశాలల్లో విద్యార్థినులు, ఉపాధ్యాయులు రంగు రంగుల బతుకమ్మలను పేర్చి ఆడి పాడారు. విద్యార్థినులు సంప్రదాయ వస్త్రాలను ధరించి బతుకమ్మలతో తరలి రావడంతో సందడి నెలకొంది. విద్యార్థినులతో పాటు ఉపాధ్యాయులు, అధ్యాపకులు సైతం ఆడి పాడారు.

చండూరు : సన్‌షైన్ పాఠశాలలో బతుకమ్మలను పేర్చుతున్న విద్యార్థినులు, ఉపాధ్యాయులు

రామగిరి : ఎంజీ యూనివర్సిటీలో బతుకమ్మ ఆడుతున్న అధ్యాపకులు, విద్యార్థినులు

కొండమల్లేపల్లి : రెయిన్‌బో పాఠశాలలో బతుకమ్మ వేడుకల్లో పాల్గొన్న ఉపాధ్యాయులు, విద్యార్థినులు

నకిరేకల్ : పాలెం ప్రాథమికోన్నత పాఠశాలలో బతుకమ్మలు పేర్చుతున్న విద్యార్థినులు

పెద్దవూర మండలం వెల్మగూడెం పీఎస్‌లో బతుకమ్మ సంబురాల్లో పాల్గొన్న హెచ్ఎం వెంకటేశ్వర్లు, ఉపాధ్యాయులు

చిట్యాల : భవిత కేంద్రంలో బతుకమ్మ వేడుకల్లో పాల్గొన్న ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు

నిడమనూరు : లిటిల్ ఏంజిల్స్ పాఠశాలలో బతుకమ్మలతో విద్యార్థినులు

హాలియా : న్యూకిడ్స్ పాఠశాలలో బతకమ్మ ఆడుతున్న విద్యార్థినులు, ఉపాధ్యాయులు

ఎన్‌జీ కళాశాలలో బతుకమ్మ ఆడుతున్న విద్యార్థినులు

మిర్యాలగూడలోని శిశ్యా పాఠశాలలో..

అడవిదేవులపల్లి : రిషి గ్రేట్ స్కూల్‌లో బతుకమ్మ సంబురాలు

నేడు గాంధీ జయంతి

మిర్యాలగూడ, అక్టోబర్ 1: పట్టణంలోని గాంధీ విగ్రహం వద్ద బుధవారం గాంధీ జయంతి వేడుకలను నిర్వహిస్తున్నామని, వేడుకల్లో ప్రజలు పాల్గొని విజయవంతం చేయాలని ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి కోరారు. మంగళవారం స్థానిక విలేకరులతో మాట్లాడుతూ గాంధీ జయంతి సందర్భంగా మిర్యాలగూడ నియోజకవర్గ వ్యాప్తంగా స్వచ్ఛ మిర్యాలగూడ కార్యక్రమం నిర్వహించనున్నట్లు చెప్పారు. ఆయా మండలాలు, గ్రామాల్లోని ప్రభుత్వ, ప్రైవేట్ సంస్థల అధికారులు, ప్రజాప్రతినిధులు, నాయకులు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

ప్రభుత్వ భూమిని పేదలకు పంచాలి : సీపీఎం

నార్కట్‌పల్లి, అక్టోబర్1 : మండలంలోని ఎల్లారెడ్డిగూడెం గ్రామంలో సర్వేనం. 280లో ఉన్న 10.09 ఎకరాల ప్రభుత్వ భూమిని ఇండ్లు లేని పేదలకు పంపిణీ చేయాలని మాజీ వైఎస్ ఎంపీపీ కల్లూరి యాదగిరి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళవారం ఎల్లారెడ్డిగూడెంలో నిర్వహించిన పార్టీ కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు. సొంతిల్లు లేక పేద ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని, వారికి ఇండ్లు నిర్మించి ఇవ్వాలని కోరారు. సమావేశంలో నాయకులు దండు రవి, నాగరాజు, శంకర్, బొడ్డుపల్లి బాషా, బొల్లెద్దు సైదులు, మాద గోని సైదులు, శంకరయ్య పాల్గొన్నారు.

నిత్యావసరాల ధరలను నియంత్రించాలని వినతి

చిట్యాల, అక్టోబర్ 1 : వ్యాపారులు నిత్యావసర వస్తువులను బ్లాక్ మార్కెట్‌కు తరలించి ధరలు పెంచుతున్నారని, అధికారులు తగిన చర్యలు తీసుకొని ధరలను నియంత్రించాలని కోరుతూ సీపీఐ ఆధ్వర్యంలో మంగళవారం డిప్యూటీ తాసీల్దార్‌కు వినతిపత్రం అందించారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు లొడంగి శ్రవన్‌కుమార్, ఎండీ అక్బర్, ఎస్‌కే షరీఫ్, దేశగాని బాలరాజు పాల్గొన్నారు.

రక్తదానంతో మరొకరికి ప్రాణదానం

- మెడికల్ కళాశాల ప్రిన్సిపాల్ అరుణకుమారి

రక్తదాన శిబిరంలో పాల్గొన్న వైద్యాధికారులు

నీలగిరి, అక్టోబర్1 : రక్తదానం చేయడం వల్ల ఆపదలో ఉన్న మరొకరికి ప్రాణదానం చేయవచ్చని నల్లగొండ మెడికల్ కళాశాల సూపరింటెండెంట్ డాక్టర్ అరుణకుమారి, ప్రిన్సిపాల్ డాక్టర్ శ్రీవాణి అన్నారు. మంగళవారం జాతీయ రక్తదాన దినోత్సవం సందర్భంగా ప్రభుత్వ వైద్యకళాశాల అనుబంధ బ్లడ్ బ్యాంక్‌లో జిల్లా ఎయిడ్స్ నియంత్రణ సంస్థ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆరోగ్యంగా ఉన్న వారందరూ రక్తదానం చేసేందుకు ముందుకు రావాలన్నారు. రక్తదానం చేసిన వారికి ప్రశంసాపత్రాలు అందించారు. కార్యక్రమంలో నర్సింగ్ సూపరింటెండెంట్ ప్రమీల, బ్లడ్ బ్యాంక్ సిబ్బంది డాక్టర్ సంధ్య, ప్రశాంత్, ఎయిడ్స్ నియంత్రణా సంస్థ జిల్లా మేనేజర్ సుధాకర్, సిబ్బంది పాల్గొన్నారు.

జమిలీ ఎన్నికలు రాజ్యాంగ విరుద్ధం : సీపీఎం

చిట్యాల, అక్టోబర్ 1 : కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం జమిలీ ఎన్నికలను తీసుకొచ్చేందుకు ఆర్డినెన్స్ తేవడం రాజ్యాంగ విరుద్ధమని సీపీఎం రాష్ట్ర కమిటీ సభ్యుడు తుమ్మల వీరారెడ్డి అన్నారు. మంగళవారం మండలంలోని వెల్మినేడులో జరిగిన పార్టీ గ్రామశాఖ సమావేశంలో ఆయన మాట్లాడారు. జమిలీ ఎన్నికలను సీపీఎం తీవ్రంగా వ్యతిరేకిస్తుందన్నారు. సమావేశంలో పార్టీ జిల్లా కమిటీ సభ్యులు జిట్ట నగేశ్, అవిశెట్టి శంకరయ్య, మల్లం మహేశ్, నెల్లికంటి నర్సింహ, జిట్ట సరోజ, అర్రూరి శ్రీను, కత్తుల లింగస్వామి, దేశబోయిన సరస్వతి పాల్గొన్నారు.

బీఆర్ఎస్ నాయకుడు అమృతారెడ్డి మృతి

- నివాళులర్పించిన మాజీ ఎమ్మెల్యే కంచర్ల

నల్లగొండ రూరల్, అక్టోబర్ 1: నల్లగొండ మండలం దోమపల్లి గ్రామానికి చెందిన బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు దేప అమృతారెడ్డి సోమవారం రాత్రి మృతి చెందారు. ఆయన రెండు నెలల క్రితం రోడ్డు ప్రమాదంలో గాయపడి ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నాడు. మాజీ ఎమ్మెల్యే కంచర్ల భూపాల్‌రెడ్డి గ్రామానికి వెళ్లి అమృతారెడ్డి మృతదేహాన్ని సందర్శించి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులను పరామర్శించారు. కుటుంబాన్ని పార్టీ పరంగా అన్ని విధాలుగా ఆదుకుంటామని భరోసా కల్పించారు. నివాళులర్పించిన వారిలో రాష్ట్ర కార్పొరేషన్ మాజీ చైర్మన్ కటికం సత్తయ్యగౌడ్, మున్సిపల్ మాజీ చైర్మన్ మందడి సైదిరెడ్డి, కనగల్, నల్లగొండ మండలాల బీఆర్ఎస్ అధ్యక్షులు ఐతగోని యాదయ్య, దేప వెంకట్‌రెడ్డి, సింగిల్ విండో చైర్మన్లు వంగాల సహదేవ్‌రెడ్డి, దోటి శ్రీనివాస్, మాజీ ఎంపీపీ కరీంపాషా, నారబోయిన భిక్షం, మాజీ జడ్పీటీసీ తుమ్మల లింగస్వామి, రావుల శ్రీనివాస్‌రెడ్డి, బడుపుల శంకర్, తవిట కృష్ణ, పొగాకు ఘట్టయ్య, మామిళ్ల సైదులు, నారబోయిన నరసింహ ఉన్నారు.

గాంధీజీ స్ఫూర్తితో సమాజ సేవ చేయాలి

- ఎంజీయూ ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ మద్దిలేటి

సర్టిఫికెట్స్ అందిస్తున్న ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ మద్దిలేటి

రామగిరి, అక్టోబర్1: మహాత్మాగాంధీ స్ఫూర్తితో విద్యార్థులు సమాజ సేవలో ముందుండాలని ఎంజీయూ ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ డాక్టర్ పి.మద్దిలేటి సూచించారు. నల్లగొండ పరిధిలోని చర్లపల్లిలోగల సాంఘిక సంక్షేమ మహిళా గురుకుల డిగ్రీ కళాశాలలో మంగళవారం నిర్వహించిన గాంధీ జయంతి వేడుకల్లో ఆయన పాల్గొని గాంధీ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. స్వచ్ఛతాహీ సేవ కార్యక్రమంలో పాల్గొని ప్రతిభ కనబర్చిన ఎన్ఎస్ఎస్ వలంటీర్లు, అధ్యాపకులకు ఆయన ప్రశంసాపత్రాలు అందించారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ పవిత్రవాణి కర్ష,

ఎన్ఎస్ఎస్ పీఓ అపర్ణ, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

లయన్స్‌క్లబ్ ఉత్తమ ప్రెసిడెంట్‌గా రమేశ్

అవార్డు అందుకుంటున్న కర్నాటి రమేశ్

మిర్యాలగూడ, అక్టోబర్ 1: లయన్స్ క్లబ్ ఆఫ్ మిర్యాలగూడ అధ్యక్షుడు కర్నాటి రమేశ్‌కు ఉత్తమ ప్రెసిడెంట్ అవార్డు లభించింది. లయన్స్‌క్లబ్ డిస్ట్రిక్ మాజీ గవర్నర్ కేఎన్.ప్రసాద్ చేతుల మీదుగా మంగళవారం ఆయన అవార్డు, ప్రసంసాపత్రాన్ని అందుకున్నారు. దాంతో పాటు లయన్స్‌క్లబ్ ఆఫ్ మిర్యాలగూడకు ఉత్తమ క్లబ్ అవార్డును కూడా అందించారు. కార్యక్రమంలో లయన్స్ ముక్కపాటి వెంకటేశ్వర్‌రావు, డాక్టర్ జాడి రాజు, గుండా గోపాలకృష్ణ, వాస్తు మల్లారెడ్డి, డైమండ్ శ్రీనివాస్, రవీందర్‌రెడ్డి, కె.అనంతరెడ్డి, వంగాల నిరంజన్‌రెడ్డి పాల్గొన్నారు.

ఆరోగ్య మహిళా కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలి

- డిప్యూటీ డీఎంహెచ్ఓ గీతావాణి

బాధితులకు సామగ్రి అందిస్తున్న గీతావాణి

దామరచర్ల, అక్టోబర్ 1: పీహెచ్‌సీల్లో ప్రతి మంగళవారం నిర్వహిస్తున్న ఆరోగ్య మహిళా కార్యక్రమాన్ని మహిళలు సద్వినియోగం చేసుకోవాలని డిప్యూటీ డీఎంహెచ్ఓ కేసా గీతావాణి అన్నారు. మండల కేంద్రంలోని పీహెచ్‌సీని ఆమె సందర్శించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ దామరచర్ల, వేములపల్లి, నిడమనూర్ పీహెచ్‌సీల్లో ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. మహిళలు ఎదుర్కొంటున్న 8 రకాల ఆరోగ్య సమస్యలపై వైద్య నిపుణులు పరీక్షలు నిర్వహించి చికిత్స చేయనున్నట్లు చెప్పారు. అనంతరం బోధకాలతో బాధపడుతున్న వారికి బకెట్, టవల్, మగ్గు, ఆయింట్‌మెంట్‌ను అందించారు. ఈనెల 5 వరకు వయో వృద్ధులకు అన్ని రకాల పరీక్షలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో మండల వైద్యాధికారి ఎం నాగేశ్వరరావు, ఆయూశ్ వైద్యాధికారి నజిమాసుల్తానా, శిరీషా, డివిజన్ సూపర్‌వైజర్ సత్యనారాయణరెడ్డి పాల్గొన్నారు.

పత్తి కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయాలి

బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు వెంకన్న

చండూరు, అక్టోబర్1 : వానకాలం సీజన్‌లో రైతులు సాగు చేసిన పత్తి ముందుగానే చేతికి వచ్చినందున ప్రభుత్వం వెంటనే పత్తి కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయాలని బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు పెద్దగోని వెంకన్నగౌడ్ డిమాండ్ చేశారు. మంగళవారం స్థానిక విలేకరులతో మాట్లాడుతూ రైతులు పత్తిని ప్రైవేటు వ్యాపారస్తులకు అమ్ముకొని మోసపోవద్దని సూచించారు. రైతులు ఆరుగాలం కష్టపడి పండించిన పంట చేతికి వస్తున్న తరుణంలో దళారులు గ్రామాల్లోకి చేరి రైతులను మభ్యపెట్టి తక్కువ ధరకు కొనుగోలు చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. పత్తిలో తేమ ఉందని, నాణ్యంగా లేదని సాకులు చెబుతూ మద్దతు ధరలో కోత పెడుతూ రైతులను మోసం చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం దళారులను అరికట్టి సీసీఐ కేంద్రాల ద్వారా పత్తి కొనుగోలు చేయాలని కోరారు.

ఉపాధ్యాయుడి డిప్యూటేషన్‌ను నిరసిస్తూ గ్రామస్తుల ధర్నా

పాఠశాలకు తాళం వేసి ధర్నా చేస్తున్న గ్రామస్తులు

తిరుమలగిరి(సాగర్), అక్టోబర్ 1: మండలంలోని శిల్గాపూర్ గ్రామ ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయుడు సీతారామరావును మరో పాఠశాలకు డిప్యూటేషన్‌పై పంపించడాన్ని నిరసిస్తూ మంగళవారం గ్రామస్తులు పాఠశాల గేటుకు తాళం వేసి ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ తాము ప్రైవేటు పాఠశాలలకు పంపకుండా ప్రభుత్వ పాఠశాలకే పంపుతున్నామన్నారు. ప్రస్తుతం పాఠశాలలో 93 మంది విద్యార్థులు ఉండగా ముగ్గురు ఉపాధ్యాయులు ఉన్నారని, అందులోనూ ఒక ఉపాధ్యాయుడిని వేరే పాఠశాలకు డిప్యూటేషన్ వేయడం వల్ల తమ పిల్లలకు చదువు చెప్పే వారు ఉండరని ఆవేదన వ్యక్తం చేశారు. సదరు ఉపాధ్యాయుడి డిప్యూటేషన్‌ను రద్దు చేయాలని, లేదా మరో ఉపాధ్యాయుడిని నియమించాలని డిమాండ్ చేశారు. విషయం తెలుసుకున్న ఎంఈఓ శ్రీనివాస్ అక్కడికి చేరుకొని గ్రామస్తులతో మాట్లాడారు. ఉపాధ్యాయుడిని పాఠశాలకు రప్పిస్తామని హామీ ఇవ్వడంతో గ్రామస్తులు శాంతించారు. కార్యక్రమంలో గ్రామస్తులు వెంకటేశ్వర్లు, సీనయ్య, ఉపేందర్, శంకర్, కోటేశం, బుచ్చిబాబు, భిక్షం, ముత్తయ్య, ప్రభావతి, కల్పన, వసంత, శాంతికుమారి పాల్గొన్నారు.

నీలగిరి కళాశాలలో ఘనంగా స్వాగతోత్సవం

మాట్లాడుతున్న ఎంజీయూ ఓఎస్‌డీ అంజిరెడ్డి

రామగిరి, అక్టోబర్1: నల్లగొండలోని నీలగిరి డిగ్రీ అండ్ పీజీ కళాశాలలో మంగళవారం డిగ్రీ విద్యార్థులకు స్వాగతోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఎంజీయూ ఓఎస్‌డీ ప్రొఫెసర్ అంజిరెడ్డి, కామర్స్ అండ్ బిజినేస్‌మేనేజ్‌మెంట్ కళాశాల ప్రిన్సిపాల్ మారం వెంకటరమణారెడ్డి ముఖ్య అతిథులుగా హాజరై మాట్లాడారు. విద్యార్థులు విద్యతోపాటు సమాజసేవలో భాగస్వామ్యం కావాలన్నారు. కళాశాల ప్రిన్సిపాల్ మారం నాగేందర్‌రెడ్డి పలు అంశాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. అనంతరం విద్యార్థులు చేసిన నృత్యాలు అలరించాయి. కార్యక్రమంలో విద్యావేత్త ఊట్కూరి మధుసూదన్‌రెడ్డి, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

హక్కుల సాధనకు బీసీలు ఏకమవ్వాలి

సమావేశంలో మాట్లాడుతున్న తిరుమలగిరి అశోక్

మిర్యాలగూడ, అక్టోబర్ 1: రాష్ట్రంలోని బీసీలంతా ఏకమై పోరాటం చేయాల్సిన సమయం వచ్చిందని బీసీ యువజన సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ తిరుమలగిరి అశోక్ అన్నారు. మంగళవారం పట్టణంలో నిర్వహించిన సంఘం నాయకుల సమావేశంలో ఆయన మాట్లాడారు. రాష్ట్రంలో అత్యధికంగా బీసీలు ఉన్నప్పటికీ రాజకీయ పార్టీలు బీసీలకు తగిన ప్రాధాన్యం ఇవ్వడం లేదన్నారు. బీసీలను ఓటు బ్యాంకుగానే చూస్తున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. త్వరలోనే బీసీ ఉద్యమం ద్వారా ఆయా పార్టీలకు తగిన గుణపాఠం చెబుతామని హెచ్చరించారు. సమావేశంలో యువజన సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు ఎర్రబెల్లి గంగాధర్, అనిల్, గోవాడ కిరణ్, సైదులు, మహేశ్, నరేశ్, వేణు, సురేశ్ పాల్గొన్నారు.

తెగిన విద్యుత్ లైన్.. తప్పిన ప్రమాదం

తెగిపోయిన విద్యుత్ తీగ

కొండమల్లేపల్లి, అక్టోబర్1 : మండల కేంద్రంలోని హైదరాబాద్ రోడ్డులో గల విద్యుత్తు ఉప కేంద్రం నుంచి నాంపల్లి మండల కేంద్రానికి విద్యుత్ సరఫరా చేసే 133 కేవీ విద్యుత్ లైన్ స్థానిక వినాయకనగర్ కాలనీ వద్ద తెగి పడింది. ఆ సమయంలో కింద ఎవరూ లేక పోవడంతో పెను ప్రమాదం తప్పింది. అయితే విద్యుత్ తీగలు ప్రమాదకరంగా ఉన్నాయని తాము మూడు నెలలుగా అధికారులకు చెబుతున్నా పట్టించుకోలేదని కాలనీవాసులు ఆరోపిస్తున్నారు. అయితే సదరు లైన్ తెగి స్థానిక ఇండ్లకు విద్యుత్ సరఫరా చేసే తీగపై పడడంతో కాలనీకి చెందిన రఘుమారెడ్డి ఇంట్లోని విద్యుత్ ఉపకరణలు కాలిపోయాయి. దాంతో రూ.30 వేల నష్టం వాటిల్లినట్లు బాధితుడు తెలిపాడు.

కట్టంగూర్ ఎస్ఐగా రవీందర్

బాధ్యతలు చేపడుతున్న ఎస్ రవీందర్

కట్టంగూర్, అక్టోబర్ 1 : కట్టంగూర్ ఎస్ఐగా ఎం.రవీందర్ మంగళవారం బాధ్యతలు చేపట్టారు. ఇక్కడ ఎస్ఐగా పని చేసిన ఎన్.శ్రీను నల్లగొండ వీఆర్‌కు బదిలీపై వెళ్లారు. తెలంగాణ ట్రాన్స్‌కోలో విధులు నిర్వహిస్తున్న రవీందర్ బదిలీపై కట్టంగూర్ వచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలో శాంతి భద్రల పరిరక్షణకు కృషి చేస్తానన్నారు. అసాంఘిక కార్యక్రమాలు, జూదం, అక్రమ మద్యం తదితర వాటిపై కఠినంగా వ్యవహరిస్తామన్నారు. చట్టాన్ని అతిక్రమిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అనంతరం పోలీస్ సిబ్బంది ఎస్ఐని శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు.

కేటీఆర్‌పై దాడికి ఖండన

శాలిగౌరారం, అక్టోబర్ 1: బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌పై మంగళవారం హైదరాబాద్‌లో కాంగ్రెస్ గూండాల దాడిని తీవ్రంగా ఖండిస్తున్నట్లు ఆపార్టీ రాష్ట్ర నాయకుడు మామిడి సర్వయ్య అన్నారు. మంగళవారం స్థానిక విలేకరులతో ఆయన మాట్లాడారు. హైడ్రా బాధితులను పరామర్శించేందుకు వెళ్లే కేటీఆర్‌పై దాడి చేయడం సరికాదన్నారు. ప్రజాస్వామ్యంలో ప్రజల కష్ట సుఖాలను అడిగి తెలుసుకునే స్వేచ్ఛ కూడా కాంగ్రెస్ ప్రభుత్వం ఇవ్వకపోవడం శోచనీయమన్నారు.

బహిరంగ ప్రకటన

ఇందుమూలముగా సమస్త ప్రజానీకానికి తెలియజేయునది ఏమనగా, నా క్లయింటు అయిన శ్రీ కాసారపు అలియాస్ కాచారపు శేఖర్ తండ్రి కాంతరావు, వయస్సు 31 సంవత్సరాలు, నివాసం ఇంటి నెం.4-9, వెంకటాద్రిపాలెం, పజ్జూరు గ్రామం, తిప్పర్తి మండలం, నల్లగొండ జిల్లా గారికి నల్లగొండ జిల్లా, తిప్పర్తి మండలం, పజ్జూరు గ్రామం యందు, సర్వే నెం.813లో ఎ.1-03 గుంటలు, సర్వే నెం.809లో ఎ.1-13 గుంటలు, సర్వే నెం.814లో ఎ.1-05 గుంటలు మరియు సర్వే నెం.817లో ఎ.0-20 గుంటలు మొత్తం ఎ.4-06 గుంటలు వ్యవసాయ భూమి కలదు. ఇట్టి వ్యవసాయ భూమిలో సర్వే నెం.813లో ఎ.1-03 గుంటలు, సర్వే నెం.814లో ఎ.0-05 గుంటలు మరియు సర్వే నెం.817లో ఎ.0-10 గుంటలు మొత్తం ఎ.1-18 గుంటలు వ్యవసాయ భూమిని రిజిస్టర్డ్ విక్రయ దస్తావేజు నెం.6806/2017, ది.15-07-2017, సబ్-రిజిస్ట్రార్, నల్లగొండ గారి సమక్షంలో శ్రీ కాచారపు కాంత రావు తండ్రి లక్ష్మణ రావు గారి వద్ద నుంచి కొనుగోలు చేసారు.

నా క్లయింట్ అయిన శ్రీ కాసారపు అలియాస్ కాచారపు శేఖర్ తండ్రి కాంతరావు గారు నల్లగొండ జిల్లా కేంద్ర సహకార సంగం బ్యాంకు, రామగిరి శాఖ, నల్లగొండ యందు ఋణము పొందుటకు అర్జీ పెట్టి ఉన్నారు. ఇట్టి విషయంపై ఎవరికైనను ఎటవంటి అభ్యంతరములు ఉన్న యెడల ఈ క్రింద తెలిపిన చిరునామాలో పది (10) రోజుల లోపల తగిన సాక్ష్యాధారాలతో తెలుపగలరు.

ఇట్టి భూమి యొక్క హద్దులు:-
ఉత్తరం: కాసారపు అనసూర్యమ్మ గారి వ్యవసాయ భూమి,
దక్షిణం: పొనుగోటి జానయ్య గారి వ్యవసాయ భూమి,
తూర్పు: కాసారపు శేఖర్ గారి వ్యవసాయ భూమి,
పడమర: కాసారపు మంగమ్మ గారి వ్యవసాయ భూమి.

ఇట్లు/- **కుంభం చెన్నకేశవరెడ్డి**
అడ్వకేట్
ఇంటి నెం.6-1-201/1,
Near S.P.R School, Boyawada, Nalgonda,
9959340573

MJR COLLEGE OF EDUCATION (B.Ed)
Recognized by NCTE, Permitted by the Govt. of T.S. Affiliated to MG University,
Marriguda (Vill & Mdl), Nalgonda (Dist), T.S.-508245

Application are invited for the 25% B-Category B.Ed. Management Seats (2024-2026) from the eligible Candidates. The vacancies as follows.

Mathematics	Physical Science/Biological science	Social Studies/English
06	08	11

The Applications should reach to the office on or before 09-10-2024, Cell 9440929903, 8186839061.
Sd/- **Correspondent**

VENKATESHWARA INSTITUTE OF PHARMACEUTICAL SCIENCES
(Approved by PCI, New Delhi & Govt of T.S. and Affiliated to JNTUH)
(Private un-aided Non-Minority Institution)
Hyd Road, CHARLAPALLY-NALGONDA. T.S.-508001. PH:9398391876, 9247800224
E-mail:vipsnalgonda@gmail.com, Website: www.vipsnalgonda.com
M.Pharmacy Admissions Notifications for Category 'B' Management Seats for the Academic Year 2024-25

Course	Intake	Management Seats
M.Pharmacy Pharmaceutics	12	04
M.Pharmacy Pharmaceutical Analysis	09	03

Applications are invited for admission into M.Pharmcay Course from the Eligible candidates for Category 'B' Seats. Application forms can be download from the college website or Directly collect from the College office. Filled in application along with copies of relevant certificates and registration fee of Rs.500/- should be submitted in the college office in person between 10 AM to 4 PM on all working days on or before 05-10-2024. Tutuio fee for M.Pharmacy course Rs.55000/- per semester. Eligibility and admission procedure as per TGCHE guidelines.
Sd/- PRINCIPAL

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్
NAMASTHE TELANGANA CLASSIFIEDS

పేరు మార్పు
చిత్తలూరి దివ్య, W/o. కీట రాజశేఖర్ R/o. H.No.12-85 1/E/A, శ్రీనివాసనగర్ కోదాడ, సూర్యాపేట జిల్లా, తెలంగాణ వాసినైన నేను నా పేరును చిత్తలూరి దివ్య నుంచి కీట దివ్య గా మార్చుకున్నాను.
NLG-

CHANGE OF NAME
I. **CHITHALURI DIVYA** W/o.Keeta Rajasekhar, R/o. H.No.12-85 1/E/A, Srinivasa nagar, Kodad, Suryapet Dist. Telangana have changed my name from **CHITHALURI DIVYA** to **K